అనంతబాబు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

ఈనాడు, రాజమహేంద్రవరం: కాకినాడకు చెందిన వీధి సుబ్రహ్మణ్యం దారుణ హత్య, డోర్ డెలివరీ కేసులో ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ రాజమహేంద్రవరంలోని ప్రత్యేక న్యాయస్థానం, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా గురువారం తీర్పునిచ్చారు. ఇప్పటికే ప్రధాన సాక్షుల విచారణ పూర్తయిందని.. నిపుణులు, దర్యాప్తు అధికారులనే విచారించాల్సి ఉన్నందున బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫు న్యాయవాదులు కోరారు. ప్రాసిక్యూషన్ తరఫున ముప్పాళ్ల సుబ్బారావు, బాధితుల తరఫున ముప్పాళ్ల విశాల్ వాదనలు వినిపిస్తూ నిందితుడికి గతంలో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే ఉల్లంఘించారన్నారు. సాక్షులను బెదిరించారని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకే గతంలో మధ్యంతర బెయిల్‌ను ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసిందన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

రంగా ఆశయాలను కొనసాగించడమే లక్ష్యం

- ఉండ్రాజవరంలో వైభవంగా విగ్రహావిష్కరణ

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, ఉండ్రాజవరం: పేదల తరఫున నిరంతరం పోరాడుతూ, వారి కోసమే

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్, వేదికపై కొత్తపల్లి సుబ్బారాయుడు, వంగవీటి రాధాకృష్ణ, మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే బలరామకృష్ణ, ఐకాస నాయకులు తదితరులు

ప్రాణాలొదిలిన వ్యక్తి వంగవీటి రంగా అని.. ఆయన ఆశయ సాధనకు నేటి తరం కృషిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఉండ్రాజవరంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ సమీపంలో రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల మాట్లాడుతూ రంగా అంటే ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎంత కాలం పదవిలో ఉన్నామని కాకుండా, ఎన్ని తరాలను ప్రభావితం చేశామనేదే ముఖ్యమన్నారు. తన తండ్రి పేదల గురించి ఆ స్థాయిలో కృషిచేయడం వల్లే ఇప్పటికీ అందరి హృదయాల్లో ఉన్నారన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లలో 11 ప్రాంతాల్లో రంగా విగ్రహాలు ఏర్పాటుచేశామని, వాటిని చూసి స్ఫూర్తి పొందాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పేదల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి రంగా అని కొనియాడారు. కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ పేదలకు ఆపద వస్తే రంగా అండగా నిలిచేవారన్నారు. కాపు ఐకాస నాయకులు ఆకుల రామకృష్ణ, ఆరేటి వికాశ్, యర్రా వేణు గోపాలరాయుడు మాట్లాడుతూ మరణం లేని జననం కొందరికే సాధ్యమని, అందులో ఆద్యుడు రంగా అన్నారు. అంతకుముందు గ్రామ కూడలి నుంచి విగ్రహం ఏర్పాటుచేసిన ప్రాంతం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలాది మంది అభిమానులు హాజరయ్యారు.

ఉండ్రాజవరంలో ర్యాలీగా విగ్రహావిష్కరణకు వస్తున్న నేతలు, అభిమానులు

న్యాయం చేస్తారా.. ఊరంతా కదిలి రమ్మంటారా..?

- పోలీసుస్టేషన్ వద్ద ఆదిలక్ష్మి బంధువులు, మహిళల బైఠాయింపు
- నిందితుడిని అప్పగించాలని డిమాండ్

తాళ్లపూడి, న్యూస్‌టుడే: పోలవరం మండలం కొత్తపట్టిసీమకు చెందిన వింటి ఆదిలక్ష్మి మెడలో బంగారు ఆభరణాలను అపహరించి.. ఆమెను గోదావరిలోకి తోసేసిన తాడిపూడికి చెందిన షేక్ యాకబ్‌ను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆమె బంధువులు, పలువురు మహిళలు గురువారం సాయంత్రం తాళ్లపూడి పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. మృతురాలి కుమార్తె సత్యబిందు, సోదరుడు సత్యనారాయణమూర్తితో కలిసి స్టేషన్ వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. ఆదిలక్ష్మికి న్యాయం జరగాలని, నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అంత వరకు కదిలే ప్రసక్తే లేదన్నారు. యంత్రాంగంలో కదలిక వచ్చేవరకు ఆందోళన నుంచి విరమించేలేదని భీష్మించుకు కూర్చున్నారు. నాలుగు రోజులైనా ఆదిలక్ష్మి మృతదేహం లభించలేదని,

ఆందోళనకు దిగిన మహిళలతో మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

పోలీసులు ఏం చేస్తున్నారో తెలియడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కేసులో న్యాయం జరగకపోతే గ్రామమంతా కదిలి వచ్చి రాకపోకలను అడ్డుకుంటామన్నారు. కన్నతల్లిని దూరం చేశాడని సత్యబిందు బోరున విలపించారు. ఎస్సై రామకృష్ణ వారితో మాట్లాడి దర్యాప్తు విధానాన్ని వివరించి, నిందితుడికి శిక్ష పడేలా చూస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

బంగారం కోసమే హత్య.. నిందితుడి అరెస్టు

చాగల్లు, కొవ్వూరు పట్టణం: కొత్తపట్టిసీమకు చెందిన ఆదిలక్ష్మి హత్య కేసులో తాళ్లపూడి మండలం తాడిపూడికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ యాకబ్‌ను బుధవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు కొవ్వూరు గ్రామీణ సీఐ విజయ్‌బాబు గురువారం తెలిపారు. వివరాల ప్రకారం.. భర్త చనిపోవడంతో పుట్టింట్లో ఉంటున్న ఆదిలక్ష్మి తాళ్లపూడిలోని ఓ మిఠాయి దుకాణంలో పని చేస్తున్నారు. గత నెల 28న రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు యాకబ్ ఆటో ఎక్కారు. ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవి కమ్మలు కాజేయాలన్న ఆలోచనతో తాడిపూడి శ్మశానవాటిక సమీపానికి ఆటోను తీసుకు వెళ్లి గొంతు నొక్కి ఆభరణాలు తీసుకుని

వివరాలను వెల్లడిస్తున్న కొవ్వూరు గ్రామీణ సీఐ విజయ్‌బాబు

గోదావరిలో తోసేశాడు. ఆమె చరవాణిని నదిలో విసిరేశాడు. రాత్రయినా ఆదిలక్ష్మి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తాళ్లపూడి స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో అదృశ్యం కేసు చేశారు. 30న యాకబ్ తాడిపూడి గ్రామ కార్యదర్శి తానేటి నవీన వద్దకు వెళ్లి ఆదిలక్ష్మిని బంగారం కోసం తానే చంపానని చెప్పడంతో ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని గురువారం హత్య చేసిన ప్రాంతానికి తీసుకువెళ్లి అక్కడ గోతిలో దాచిన బంగారు ఆభరణాలు, చీర, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అప్పులు తీర్చేందుకు, ఆటో ఫైనాన్స్ కట్టేందుకు ఇబ్బందులు పడుతున్న యాకుబ్ బంగారం కోసమే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడన్నారు. ఆదిలక్ష్మి ఆచూకీ కోసం అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయని సీఐ తెలిపారు. తాళ్లపూడి, కొవ్వూరు గ్రామీణ ఎస్ఐలు టి.రామలక్ష్మి, శ్రీహరి, తమ సిబ్బంది విచారణలో చాకచక్యంగా పనిచేశారని అభినందించారు.

తెలుగు యూనివర్సిటీలో కొత్త కోర్సులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులు ప్రవేశ పెడుతున్నామని వైస్ ఛాన్సలర్ డి. మునిరత్నం నాయుడు తెలిపారు. ఎంఏ తెలుగుతో పాటు జ్యోతిషంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు, యోగాలో డిప్లొమా కోర్సులు నవంబర్‌లో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. జ్యోతిషం సర్టిఫికెట్ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు అర్హులన్నారు. ఆ తర్వాత డిప్లొమా చేయొచ్చన్నారు. యోగాలో డిప్లొమాకు ఇంటర్ ఉత్తీర్ణత, సర్టిఫికెట్ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత చేసిన వారు అర్హులన్నారు. దరఖాస్తులను ఈనెల 17లోగా విశ్వవిద్యాలయంలో అందజేయాలని సూచించారు. ఆలస్య రుసుము రూ.300తో 22లోగా అందజేయాలన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ లేదా 94926 92389, 80032 947005 నంబర్లలో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న వైస్‌ఛాన్సలర్ మునిరత్నం నాయుడు

బార్ అసోసియేషన్ నూతన భవనంపై 'స్టేటస్ కో'

- కౌంటర్ వేయాలని ఆదేశం

ఈనాడు, అమరావతి: రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ నూతన భవనం అనుమతులకు విరుద్ధంగా నిర్మించారని హైకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణ వరకు యథాతథ స్థితి(స్టేటస్ కో) పాటించాలని ప్రతివాదులకు సూచించింది. హైకోర్టు అనుమతిచ్చిన ప్లాన్‌లో వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారని, దీనికి భిన్నంగా నిర్మించారని ఆక్షేపించింది. భవన నిర్మాణ రివైజ్డ్ ప్లాన్‌ను ఆమోదించాలని కోరుతూ హైకోర్టు పరిపాలన విభాగానికి తాజాగా అభ్యర్థనలు పంపారని, ఇదేదో భవనం ప్రారంభించడానికి ముందే చేసి ఉండాల్సిందని హితవు పలికింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని బార్ అసోసియేషన్ బిల్డింగ్ కమిటీ కన్వీనర్ సీహెచ్ ప్రభాకర్‌రావును ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

- బార్ అసోసియేషన్ నూతన బిల్డింగ్‌ను అక్రమంగా నిర్మిస్తున్నారని పేర్కొంటూ రాజమహేంద్రవరానికి చెందిన న్యాయవాది వల్లూరి సురేష్ హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం విదితమే. గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ బిల్డింగ్ కమిటీ కన్వీనర్ తరఫున న్యాయవాది ప్రబల రాజశేఖర్ వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం.. తదుపరి విచారణ వరకు యథాతథ స్థితిని పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

కడియం నర్సరీల అభ్యున్నతికి వినతి

కడియం, న్యూస్‌టుడే: కడియం నర్సరీల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారని కడియపులంక సర్ ఆర్థర్‌కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొరుసు సుబ్బారాయుడు తెలిపారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్‌ను గురువారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సరీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించామన్నారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు మొక్క అందిస్తున్న నర్సరీ సంఘ అధ్యక్షుడు సుబ్బారాయుడు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	15,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	26,000
గటగట	23,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	145-00
రిటైల్ లైవ్	172-00
డ్రెస్ట్	267-00
స్కిన్‌లెస్	301-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

బ్యాంక్ ఆఫ్ బరోడా (Bank of Baroda) — ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533101, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 0883-2490509, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.bank.in

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన అనుబంధం IV-A ((రూల్ 6(2) & 8(6) చూడగలరు))

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు నదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/లు / తనఖాదారు/హామీదారు/లు/తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు/ రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరముల దిగువ తెలుపబడినవి.

1 **ఋణగ్రహీత/లు /హామీదారు/ తనఖాదారు/లు : 1) శ్రీ గుబ్బల శ్రీను (ఋణగ్రహీత), తండ్రి : వీర్రాజు,** 8-5-52, గొల్ల డొంకల వీధి, రామచంద్రపురం, తూర్పు గోదావరి జిల్లా-533255, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.06070500010229.**
మొత్తం బకాయి : రూ.1,32,23,921.48 పై. (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు చార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ గుబ్బల సత్యనారాయణ (ఋణగ్రహీత), తండ్రి : నారాయణమూర్తి, 7-2-29, గుబ్బలవారిపేట, రామచంద్రాపురం, తూర్పు గోదావరి-533255, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం.06070500010230.**
మొత్తం బకాయి : రూ.1,32,15,295.35 పై. (తేది.21-04-2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు చార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
3) శ్రీ రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు (హామీదారు మరియు ఆస్తి యజమాని), తండ్రి : రుద్రారపు సత్యనారాయణ, 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533437.
స్థిరాస్తి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, గండేపల్లి - సూరంపాలెం రోడ్డు దగ్గరలో, రంగంపేట గ్రామం & పంచాయితీ వద్ద ఆర్.యస్.నెం.82/1 లోని ఎ.3-51 సెంట్లు (వ్యవసాయేతర భూమిగా మార్చబడినది) ఖాళీ స్థలము. **హద్దులు : ఉత్తరం** : యం.గోపన్న & ఇతరుల భూమి, **దక్షిణం** : సి.హెచ్.వెంకన్న & ఇతరులు భూమి, రోడ్డు, **తూర్పు** : వి.బుద్దులు అలియాస్ పెద్దరాజు గారి భూమి, **పడమర** : వి.వీర వెంకట లక్ష్మీపతి రావు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : లాంఛనాత్మకం**

రిజర్వు ధర : రూ.1,09,25,000/- ధరావతు : రూ.10,92,500/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.25,000/-

ఈ వేలం తేది & సమయం : 17-10-2026, సమయం : మధ్యాహ్నం గం. 02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 12-10-2026, ఉదయం గం.11.00 ల నుండి మధ్యాహ్నం గం.03.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : **https://bankofbaroda.bank.in/e-auction** మరియు **https://baanknet.com** లింక్‌ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు **అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199** నందు సంప్రదించగలరు.

తేది : 01-10-2026, ప్రదేశం : రాజమండ్రి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9490992552

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్‌హౌసింగ్, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **వేరొక చిరునామా: మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్ హౌసింగ్, ఆఫీస్ చిరునామా: సంప్రదించవలసిన వారు: మేనేజింగ్ పార్టనర్ : శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డివారి వీధి, శాంతినగర్, కాకినాడ-533004. **హామీదారులు: 1) శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **2) శ్రీమతి పద్మావతి జంపాన,** భర్త: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **3) శ్రీ సాయిరాజ్ జంపాన,** తండ్రి: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **4) శ్రీ సీజన్స్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్: శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, ప్లాటు నెం.59, అమర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కావూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500034.

డిమాండ్ నోటీసు తేది: 01-07-2022 **డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.6,00,06,891/-**
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.28-09-2026 నాటికి **రూ.11,70,76,692/- + తేది.29.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు: ఆస్తి ఐడి : SBIN8911995166
తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ సబ్ రిజిస్ట్రీ, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ పట్టణం, సూర్యారావుపేట గ్రామం, విద్యుత్ నగర్, బ్లాకు నెం.68, వార్డు నెం.29, కొత్త సర్వే నెం.180లోని ఎ.14.65 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున మధ్య భాగంలోని ఎ.3.02 సెంట్లు విస్తీర్ణంలో 1560 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి ఐడియల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ సొసైటీ పాలక మండలి వారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన తూర్పు గోదావరి జిల్లా, కాకినాడకు చెందిన శ్రీ జంపాన సాయిరాజ్, తండ్రి: బాల గాంధీరాజు గారి పేరున కలదు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3193/2019 తేది:28-03-2019 ప్రకారం) హద్దులు మరియు కొలతలు: తూర్పు:** 195.6 అ॥లు - ఐడియల్ కాలేజీకి చెందిన స్థలం, **ఉత్తరం** : 70 అ॥లు - నాన్సీ వీధి (మున్సిపల్ రోడ్డు), **దక్షిణం:** 70 అ॥లు - ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం, **పడమర** : 206 అ॥లు - ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం.
పైన తెలిపిన హద్దులలోని 1560 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణం అన్నీ ఈజిమెంట్ హక్కులు మరియు ఉమ్మడి దారులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.4,68,00,000/- ధరావత్తు : రూ.46,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 22-10-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 03-10-2026 నుండి 21-10-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com &** టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డెట్ రికవరీ ట్రిబ్యునల్ **(DRT)** / అప్పెలేట్ ట్రిబ్యునల్ **(DRAT)** / హై కోర్టు / సుప్రీం కోర్టు నుండి ఈ విషయంలో మంజూరు చేయబడిన స్టే / స్టేటస్ కో కారణంగా బ్యాంకుకు పంపిన వేలం విక్రయ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని / రిఫండ్ చేయాలని కోరే తదుపరి క్లెయిమ్ ఏదీ బ్యాంక్ ద్వారా స్వీకరించబడదు. విక్రయ ప్రక్రియను పూర్తి చేయడానికి మరియు పరిష్కారం కోసం బ్యాంక్ సంబంధిత వేదికలలో దీనిని తగిన విధంగా సూచిస్తుంది.
3) విజయవంతమైన బిడ్డర్ ఆస్తిని తన పేరిట బదిలీ చేయడం కోసం అయ్యే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, రుసుములు, **GST** మొదలైన అన్నీ అవసరమైన ఖర్చులను భరించాలి.
4) బకాయి ఉన్న విద్యుత్ ఛార్జీలు, నీటి కనెక్షన్ ఛార్జీలు, మునిసిపల్ పన్నులు, ఇతర భూమి మరియు భవన పన్నులు, సొసైటీ ఛార్జీలు, రుసుములు, **GST** మొదలైన అన్నీ చట్టబద్ధమైన / చట్టబద్ధం కాని బకాయిలను ఎవరికైనా చెల్లించడం అనేది కేవలం విజయవంతమైన బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత మాత్రమే.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ **https://baanknet.com** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేది:28-09-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి శ్రీసాయిలక్ష్మీ లాడ్జి SVG మార్కెట్ రోడ్, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3,17 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడిలో E/F 163 గజాలు & గాడాల నారాయణ స్కూల్ ప్రక్కన E/F 208 గజాల స్థలం అమ్మకం. RUDA Approved, ✆ 7396944459.

GENERAL

Gated community RERA approved plots on highway in Chodavaram within 15 minutes from Benz Circle, Vijayawada. Contact: 9966116668

JOBS

Wanted Admin M/F for Hospital at Rajahmundry Qly: MBA HR and Marketing Or Any Degree Contact On: 93999 91112.

విజయవాడలోని ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు టిఫిన్ మాస్టర్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 70755 21910.

Rjyలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ సైట్ సూపర్‌వైజర్, సైట్ ఇంజినీర్, డ్రైవర్ కావలెను. 9676292142.

రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్ పంప్స్ లో సివిల్ వర్క్ చేయుటకు తగిన అర్హత కలిగిన సూపర్ వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆: 9491852982.

అకౌంటెంట్ (Tally), కౌంటర్ సేల్స్ బాయ్స్ (ఇంటర్) కావలెను. Cont: R.అమ్మిరాజు & కంపెనీ, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి. Cell: 98481 84494.

పటవల ఫైడా కాలేజీ నందు పనిచేయుటకు కాకినాడ, మాచవరం, మండపేట, తాటిపర్తి ఏరియాలకు బస్సు డ్రైవర్స్ కావలెను. సంప్రదించవలసిన నెంబర్: 8500059344, 8985948950

JAWA Bike షోరూంలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన మెకానిక్స్ మరియు హెల్పర్స్ కావలెను. అడ్రస్సు: JAWA Bike షోరూం, బస్టాండ్‌దగ్గర, రాజమండ్రి. ✆ 9885770999, 8142314999, 7893626670.

సరస్వతి విద్యాలయ్ స్కూల్ కిచెన్‌లో పని చేయడానికి 1 మగ వంట మనిషి కావలెను. సరస్వతి విద్యాలయ్, ప్రత్తిపాడు/ తాడేపల్లిగూడెం, ✆ 96036 45678.

రాజమండ్రిలో డిజైనింగ్ వచ్చిన DTP, S/J ఆపరేటర్స్ కావలెను. తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చిన రిసెప్షనిస్ట్ కావలెను. లోకల్‌వారు మాత్రమే 92466 57116.

RJY, KKD, అన్నవరం ప్ర||కంల్లో సెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్స్ కావలెను. జీ|| 12to15వేలు, రూం+భో రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, RJY. 9392269369, 9492144369.

రాజమండ్రిలో పార్ట్‌టైమ్ తెలుగు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి. ✆ 63022 91298.

రాజమండ్రిలోని శుభమస్తు షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ మెన్స్, సేల్స్‌ఉమెన్స్ & హెల్పర్స్ కావలెను. ✆ 9014216805, 6301959308

నర్సులు కావలెను. ANM/ GNM/ స్టాఫ్ నర్సులు స్థలం: రాజమండ్రి, డ్యూటీ: 8 గంటలు, జీతం: Rs 15000/- ✆ 97057 67888.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-65** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: **8008597607**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అధీకృత అధికారి కార్యాలయం : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ. మరియు బ్రాంచ్ ఆఫీస్: కాకినాడ-533001, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **బ్రాంచి ఆఫీస్ : కాకినాడ, డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదార్లు/దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

వారి యొక్క చివరగా తెలిసిన చిరునామాలకు పంపిన నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి. కాబట్టి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి ఈ విషయం తెలియజేయబడుతుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) బొజ్జా సురేష్ కుమార్, సి/ఓ: బి.వి.వి. అప్పారావు, ఫ్లాట్ నెం.602, ఎ-బ్లాక్, లాన్సం ఇటానియా, పుప్పలగూడ, కె.వి. రంగారెడ్డి-500089, తెలంగాణ.
2) పెదపాటి లలితాదేవి, భర్త: వెంకట గణేష బ్రహ్మానంద చంద్రశేఖర్, డి.నెం. 73-18-19/36 సి12, ఎవి అప్పారావురోడ్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సాయి టవర్స్, రాజమండ్రి-533101, తూర్పుగోదావరి జిల్లా.
3) నీలం వెంకట రమేష్, తండ్రి: వెంకట రామారావు, డి.నెం. 51-9-21, గుడిమెట్ల వారి వీధి, జగన్నాథపురం, కాకినాడ- 533002, తూర్పుగోదావరి జిల్లా.

NPA తేది	10.05.2025
డిమాండ్ నోటీసు తేది	29.05.2026
లోను ఋణం మొత్తం	రూ.50,00,000/-(అక్షరాల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
లోను అగ్రిమెంట్ నెం.	KKNDATF2210310008
ది.28.05.2026 నాటికి బకాయి మొత్తం	రూ.54,45,903/- (అక్షరాల యాభై నాలుగు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరాలు - లోను అగ్రిమెంట్ నెం. KKNDATF2210310008
గతంలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్ రిజిస్ట్రీ, పిఠాపురం మండలం, పిఠాపురం మునిసిపాలిటి, పిఠాపురం గ్రామం, ఎస్.నెం.719/1 లో య 1.83 1/2 సెంట్లు, సర్వేనెంబర్ 719/2 లో య 0.28 సెంట్లు మరియు సర్వే నెంబర్ 719/3 లో య 1.03 సెంట్లు. మొత్తం య 3.14 1/2 సెంట్లు భూమిని వ్యవసాయం నుండి వ్యవసాయేతర వినియోగంలోకి మార్చి ఎల్‌పి నెం. 54/2021/1063/కెఎయుడిఎ ప్రకారం గృహ నిర్మాణ స్థలాలుగా విభజించడం జరిగింది. డోర్ నెం. 4-3-39బి సమీపంలో, అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడిన ఈ క్రింది సరిహద్దుల పరిధిలోని రెండు అంశాలు కలిగిన మొత్తం 494.9 చ.గ.ల విస్తీర్ణం అంటే 241.75 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.8 మరియు 253.15 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.10. **ఐటెం నెం.1: 241.75 చ.గ.ల విస్తీర్ణం కలిగిన ప్లాట్‌నెం.8, తూర్పు:** 33 అడుగులు 40 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ఇతరుల స్థలం 33 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.9 స్థలం 67.3 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.7 స్థలం, 64.8 అడుగులు. **ఐటెం నెం.2:** 253.15 చ.గ.ల విస్తీర్ణం కలిగిన ప్లాట్‌నెం.10, **తూర్పు:** 57 అడుగులు - ప్లాట్ నెం. 25ఎ మరియు 26ఎ స్థలాలు. **పడమర:** 52 అడుగులు - 40 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **దక్షిణం:** 41.10 అడుగులు- 40 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **ఉత్తరం:** 41.10 అడుగులు- ప్లాట్ నెం.11.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాతపూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: కాకినాడ. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్